క్లుప్తంగా

అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు

కాజీపేట రూరల్: వరంగల్ గ్రూప్ హెడ్‌క్వార్టర్ ఎన్‌సీసీ పరిధిలోని వరంగల్, ఖమ్మం ఎన్‌సీసీ యూనిట్లలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలలో చదువుతున్న ఎన్‌సీసీ విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని వరంగల్ ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్ ఏబీ.దుబే ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరంలో ఎన్‌సీసీలో ప్రవేశం పొందిన కేడెట్ల నుంచి నిబంధనల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని పేర్కొన్నారు.

'దాస్యంను విమర్శిస్తే సహించం'

హన్మకొండ: నిత్యం జనం మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు, నాయకులు హెచ్చరించారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విమర్శలు, ఆరోపణలపై ప్రజాకోర్టులో తేల్చుకునేందుకు రావాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డికి సవాల్ విసిరారు. సమావేశంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, చెన్నం మధు, సోదా కిరణ్, మామిళ్ల రాజు, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, మాడిశెట్టి విద్యాసాగర్, నాయకులు పులి రజనీకాంత్, చీకటి ఆనంద్, కిషన్ సతీష్ పాల్గొన్నారు.

గోవిందాద్రుడి హుండీ లెక్కింపు



వరంగల్ చౌరస్తా: గోవిందరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా హుండీని గురువారం లెక్కించారు. గతేడాది రూ.1,00,519 రాగా ఈ ఏడాది రూ.1,73,565 ఆదాయం సమకూరిందని దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో దేవాదాయ, ధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సంజీవ రెడ్డి, కార్య నిర్వాహణ అధికారి వై.రత్నాకర్ రెడ్డి, క్లర్క్ గోపు శ్రీనివాస్, ప్రధాన అర్చకుడు వరయోగుల శ్రీనివాసాస్వామి, కార్పొరేటర్ చింతాకుల అనిల్, దేవాలయ రథ సారథులు సునీల్, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

పాటల సీడీ ఆవిష్కరణ



హన్మకొండ: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని హనుమకొండకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు బొల్లికొండ వీరేందర్ రచన, నిర్మాణ సారథ్యంలో రూపొందించిన అంబేడ్కర్ పాటల సీడీని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో మంత్రులు సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి సీడీని కేటీఆర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ వాసుదేవ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు పవన్ గౌడ్, సింగర్ అండ్ మ్యూజిక్ డైరెక్టర్ పూర్ణచందర్ పాల్గొన్నారు.

డీజిల్ లోకోషెడ్‌లో రక్తదానం



కాజీపేట రూరల్: డీజిల్ లోకోషెడ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకొని రైల్వే డీజిల్ లోకోషెడ్‌లో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఎంఈ సందీప్‌కుమార్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన రైల్వే కార్మికులను అభినందించారు. ఈమేరకు 60 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అనంతరం, రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఆశ, డాక్టర్ కల్పన, డీఎంఈ హనుమానాయక్, ఏడీఎంఈలు భానుప్రసాద్, నాగరాజశేఖర్, ఎల్‌ఎఫ్ రాజశేఖర్, ఇఎఫ్ రమేష్‌కుమార్, మజ్దూర్ యూనియన్ బ్రాంచి నాయకులు వేదప్రకాష్, భిక్షపతి, ఎస్‌కె.జానీ, జి.రాజేశ్వర్‌రావు, ఇనిస్టిట్యూట్ సెక్రెటరీ భీష్మదేవ్, యూత్ సభ్యులు రవికిరణ్, శివప్రసాద్, నరేష్, శ్రీనివాస్, తిరుపతి, సుష్మిత, విజయ పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఇళ్లు ఇస్తాం

ఖిలా వరంగల్: భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయిస్తానని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈమేరకు హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధర్మారెడ్డిని వరంగల్ 17వ డివిజన్ దూపకుంటకు చెందిన భూ నిర్వాసితులైన ఓరుగల్లు ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు వారు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఈసంపల్లి సంజీవ, అప్ప రవి, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం



అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న పద్మ



కాశిబుగ్గ జంక్షన్‌లో..

హన్మకొండ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నగరవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేశారు. బీజేపీ ఎస్సీ మోర్చా హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహానికి గురువారం క్షీరాభిషేకం చేశారు. ఈమేరకు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మధు, నాయకులు పాలాభిషేకం చేసి విగ్రహాన్ని శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు రామిండ్ల బాబురావు, మహేందర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు బీజేపీ కృషి

కాశిబుగ్గ: డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశయాలను అమలు చేసేది బీజేపీ మాత్రమేనని పార్టీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ నగరంలోని అంబేడ్కర్ విగ్రహాలను శుద్ధి చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మార్టిన్ లూథర్, కుసుమ సతీష్, డాక్టర్ వన్నాల వెంకటరమణ, కనుకుంట్ల రంజిత్, సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, మాదాసి రాజు, సతీష్‌షా, వీరస్వామి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయండి

వరంగల్ చౌరస్తా: ఈనెల 15న నిర్వహించనున్న నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు కుసుమ సతీష్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు కోరారు. వరంగల్ 26వ డివిజన్ గిర్మాజీపేటలో నిరుద్యోగ మార్చ్ కరపత్రాలను బాకం హరిశంకర్ ఆధ్వర్యంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు అచ్చ విద్యాసాగర్, రత్నం సతీష్‌షా, సముద్రాల పరమేశ్వర్, చింతం రాజు, కనుకుంట్ల రంజిత్, రఘునాథ్ రెడ్డి, మార్టిన్ లూథర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖిలా వరంగల్: ఈనెల 15న హనుమకొండ కేయూ క్రాస్ రోడ్డు నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌కు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీజేపీ నేత, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పిలుపునిచ్చారు. ఈమేరకు వరంగల్ శంభునిపేట, రంగశాయిపేటలో బీజేపీ నేత కొల్లూరి యోగనంద్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓబీసీ మోర్చా కందిమల్ల మహేష్, కృష్ణకిషోర్, సందీప్, అర్జున్, రవి, రాజేష్, నలుబోలు విష్ణు, సోను వినయ్, సత్యనారాయణ నాగరాజు, వెంకన్న, అనిశెట్టి వేణు, అనిల్, మనోహర్, మధు, రంజిత్ పాల్గొన్నారు.

నేటినుంచి జార్జిరెడ్డి వర్ధంతి సభలు

విద్యారణ్యపురి: ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార పీడీఎస్‌యూ వ్యవస్థాపకుడు జార్జిరెడ్డి వర్ధంతి సభలను ఈనెల 14నుంచి 18వరకు నిర్వహించనున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకటరెడ్డి తెలిపారు. ఈమేరకు సంబంధిత వాల్‌పోస్టర్లను కాకతీయ యూనివర్సిటీలో గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగ సమస్యలతోపాటు సామాజిక సమస్యలు, అన్యాయాలపై పోరాడిన జార్జిరెడ్డిని మతోన్మాద శక్తులు హతమార్చాయని గుర్తుచేశారు. జార్జిరెడ్డి స్ఫూర్తితో పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ కేయూ బాధ్యులు శ్రవణ్, పవన్, కృష్ణ, రాజు, స్వప్న, వంశీ, రూపేష్ పాల్గొన్నారు.

ఇంటిమీద వ్యక్తి మృతదేహం లభ్యం

రామన్నపేట: వరంగల్ కొత్తవాడలోని వాసవికాలనీలోని ఓఇంటి మీద 45ఏళ్ల వయసు గల వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించి భద్రపర్చినట్లు మట్టెవాడ పోలీసులు తెలిపారు. మరిన్ని వివరాలకు 87125 85005, 87125 84607 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

కరీమాబాద్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌ను ప్రతీఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్ అన్నారు. 43వ డివిజన్ జక్కలొద్దిలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేడ్కర్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈదురు అరుణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

నక్కలపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రమేష్ గురువారం శంకుస్థాపన చేశారు. రూ.60 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్పొరేటర్ ఈదురు అరుణ, నాయకులు విక్టర్, ఉదయ్‌కిరణ్, మల్లయ్య, నర్సింగరావు, సాంబయ్య, కిరణ్, గోవర్ధన్, మధు, యాకుబ్, షణ్ముఖరెడ్డి, సారయ్య, సారంగం, వెంకటేష్, జయశంకర్, జగపతి, అశోక్, అనంత్ పాల్గొన్నారు.

మనుస్మృతిని తీసుకొచ్చేందుకు కుట్ర



పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

హసన్‌పర్తి: డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకొచ్చేందుకు కుట్ర జరుగుతోందని సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్ విమర్శించారు. సామాజిక వారోత్సవాల్లో భాగంగా 10కే వాక్ ఫర్ సోషల్ జస్టిస్ నినాదంతో గురువారం పాదయాత్ర నిర్వహించారు. 56వ డివిజన్ గోపాలపురం వద్ద ప్రారంభమైన పాదయాత్ర.. కలెక్టరేట్ వరకు సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. ఈక్రమంలో రాజ్యాంగాన్ని రక్షించేందుకు ప్రజలు సామాజిక పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ గాదె ప్రభాకర్‌రెడ్డి, బొట్ల చక్రపాణి, సారంగపాణి, మెట్టు రవి, పుల్ల అశోక్, సంపత్, మహేష్ పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యం ఎంతో ఉపయోగకరం



కార్యక్రమంలో పాల్గొన్న ఆయుర్వేద వైద్యులు

నయీంనగర్: ఆయుర్వేద వైద్యం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఆయుష్ వైద్య సేవలు ప్రస్తుతం అంతటా అందుబాటులో ఉన్నాయని ఆయుష్ ఆర్‌డీడీ రవినాయక్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిజ్ఞాస ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రం సామ జగన్‌మోహన్ స్మారక భవన్‌లో ఆయుర్వేద విద్యార్థుల సమ్మేళనం, ఆయుర్ అన్వేషణ కార్యక్రమం గురువారం జరిగింది. అందులో భాగంగా రక్తమోక్షణ అంశంపై సెమినార్, వర్క్‌షాప్ నిర్వహించారు. డాక్టర్ మాసడి బాబురావు మాట్లాడుతూ భారతీయ ఆయుర్వేద వైద్యం వైపు అనాదినుంచి ప్రపంచం ఆసక్తిగా చూస్తోందని తెలిపారు. జలజలతో రక్తం మోక్షణ వైద్యం గురించి డాక్టర్ భాస్కర్‌రావు, విశ్వనాథ రసరస వైద్యం గురించి డాక్టర్ రామకృష్ణ వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్ రెడ్డి, జిజ్ఞాస రాజేష్, శ్రీజరెడ్డి, రంజిత్, రాష్ట్రంలోని పలు ఆయుర్వేద కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజిరెడ్డి

విద్యారణ్యపురి: విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజిరెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యాశాఖ, గుజరాత్‌లోని ఒయాసిస్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కాజీపేట ప్రాంతంలోని బాలవికాస్ – దివ్యదీప్తి భవన్‌లో రాష్ట్రంలోని 35డిగ్రీ కళాశాలలకు చెందిన ఎంపిక చేసిన విద్యార్థులకు ఐదురోజుల పాటు శిబిరాన్ని ప్రారంభించారు. శిక్షణ శిబిరంలో కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రాంబాబు, శిక్షకులు డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ తిరుపతి, డాక్టర్ మాధురి, డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ రవిరాజ్ మాట్లాడారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటినుంచి అగ్నిమాపక వారోత్సవాలు



వివరాలు వెల్లడిస్తున్న భగవాన్‌రెడ్డి

వరంగల్: ఈనెల 14నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతం చేయాలని వరంగల్ డివిజనల్ ఫైర్ ఆఫీసర్ ఎం.భగవాన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మట్టెవాడలోని అగ్నిమాపక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారోత్సవాల వివరాలను ఆయన వెల్లడించారు. 14న అగ్నిమాపక యంత్రాల ప్రదర్శన, 15న రద్దీ ప్రాంతాల్లో ప్రమాదాలపై ప్రజలకు అవగాహన, 16న ఆస్పత్రుల్లో ఫైర్ డ్రిల్, నివారణ, 17న అపార్టుమెంట్లు, ఎల్‌పీజీ, విద్యుత్ పరికరాలపై అవగాహన, 18న పరిశ్రమలు, పెట్రోల్ బంక్‌లు, గ్యాస్‌గోదాముల్లో ఫైర్ డ్రిల్, అవగాహన, 19న ఫంక్షన్‌హాళ్లు, విద్యాసంస్థలు, మల్టిప్లెక్స్, సినిమా థియేటర్లలో సదస్సులు, 20న వర్క్‌షాపులు, సెమినార్లు ప్రమాదాలపై నిర్వహించనున్నట్లు వివరించారు. సమావేశంలో వరంగల్, హనుమకొండ ఫైర్ ఆఫీసర్లు శ్రీనివాస్‌రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

సాంఘిక సమానత్వం సాధించాలి

ఖిలా వరంగల్: డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు, సాంఘిక సమానత్వాన్ని సాధించడానికి ప్రతీఒక్కరు కృషి చేయాలని సామాజిక న్యాయవేదిక వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్ సూచించారు. అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని విద్యానగర్ కాలనీలో చాణిక్య విద్యానికేతన్ పాఠశాల ప్రాంగణంలో సామాజిక న్యాయ వేదిక వరంగల్ ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగ రచనలో పౌరుల హక్కులు, విధుల'పై గురువారం చర్చాగోష్ఠి నిర్వహించారు.

వంద కాదు.. మూడు వేల రోజులైంది

హసన్‌పర్తి: వంద రోజులు కాదు.. సుమారు మూడు వేల రోజులైంది.. ఇంకెప్పుడు ఎస్సీ వర్గకరణకు చట్టబద్ధత కల్పిస్తారని ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు ప్రశ్నించారు. వర్గీకరణ పేరుతో ఓట్లు దండుకుని ఎస్సీలను బీజేపీ మోసం చేసిందని ఆరోపించారు. ఎంపీపీ సమావేశ మందిరంలో ముఖ్యకార్యకర్తల సమావేశం గురువారం జరిగింది.

ముస్లింలకు ఆర్థిక సాయం

వరంగల్ చౌరస్తా: రంజాన్ మాసం ఉపవాస దీక్షల సందర్భంగా పేద ముస్లింలకు టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ గురువారం ఆర్థిక సాయం అందజేశారు. 27వ డివిజన్‌లోని యాకుబ్‌పురలోని పేద కుటుంబాలకు చేయూతనందించినట్లు చెప్పారు.

ఎంఎస్ఎఫ్ సదస్సును విజయవంతం చేయాలి

కేయూ క్యాంపస్: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 17, 18 తేదీల్లో చలో తిరుపతి కార్యక్రమాన్ని చేపట్టామని, అక్కడ జరగనున్న జాతీయ సదస్సును విజయవంతం చేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) కేయూ ఇన్‌చార్జ్ వడ్డేపల్లి మధు పిలుపునిచ్చారు. కేయూ గెస్ట్‌హౌస్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

రైల్వే జంక్షన్‌లో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

కాజీపేట: కాజీపేట రైల్వే జంక్షన్ పరిసర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులను పోలీసులు గురువారం ఏర్పాటు చేశారు. ఇటీవలి కాలంలో రైల్వే జంక్షన్ ఆవరణలో కొంతమంది ఇష్టారీతిగా వాహనాలను పార్కింగ్ చేసి విధి నిర్వహణకు వెళ్లి తిరిగి వచ్చేసరికి ఆ వాహనాలు చోరీకి గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్సై ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

కాశిబుగ్గ: ఈనెల 20వ తేదీన జరగనున్న బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి నాయకులు, ప్రజలు తరలిరావాలని 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్ పిలుపునిచ్చారు. 19, 20వ డివిజన్లలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ బొట్టుపెట్టి ఆత్మీయ సమ్మేళనానికి రావాలని ఆహ్వానించారు.

చైతన్యయాత్రను విజయవంతం చేయాలి

హన్మకొండ: ప్రజా సమస్యలపై చేపట్టిన ప్రజా చైతన్యయాత్రను విజయవంతం చేయాలని పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమొక్రటిక్ రాష్ట్ర అధ్యక్షుడు పోతులూరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. హనుమకొండలోని కార్యాలయంలో యాత్ర కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్యయాత్ర చేపట్టనున్నట్లు వివరించారు. పార్టీ హనుమకొండ నగర అధ్యక్షుడిగా గొర్రె ప్రభాకర్‌ను నియమించినట్లు తెలిపారు.

ఆకతాయిలపై షీటీం మెరుపు దాడి

ఖిలా వరంగల్: మధ్యకోట చింతల్ రహదారిలోని వాకింగ్ గ్రౌండ్ ఏరియాలో వాకింగ్ చేసే మహిళల పట్ల ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఈమేరకు రెండు రోజులుగా వరంగల్ ట్రైనీ ఐపీఎస్ అధికారి అంకిత్ స్వరూప్ ఆధ్వర్యంలో షీటీమ్ ఏసీపీ డేవిడ్ నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ సంజీవ్‌రావు, సిబ్బంది రెక్కీ నిర్వహించారు. గురువారం రాత్రి వాకింగ్ గ్రౌండ్ షీటీమ్ అధికారులు మెరుపు దాడి చేసి సుమారు 20మంది ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అంకిత్ స్వరూర్ మాట్లాడుతూ ఆకతాయిలు వేధిస్తే 87126 85257, 87126 85142, 87126 85270 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కాజీపేట రూరల్: రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు కాల్వ శ్రీనివాస్, సీహెచ్.శంకర్‌రావు అన్నారు. భారతీయ ఢిల్లీ రైల్వే బోర్డు పీఎన్ఎం సమావేశంలో రైల్వే ఇంజనీరింగ్ విభాగానికి చెందిన గ్యాంగ్‌మెన్ల సమస్యలను పరిష్కరించాలని ప్రస్తావించినట్లు తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో ఢిల్లీ రైల్వే బోర్డు సీఈఓ, రైల్వే బోర్డు చైర్మన్ ఏకే.లాహోటి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని కాజీపేట జంక్షన్‌కు శ్రీనివాస్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు స్వాగతం పలికారు.

అంబేడ్కర్ జయంతిని జయప్రదం చేయాలి

హన్మకొండ: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని జయంతి ఉత్సవాల కమిటీ హనుమకొండ జిల్లా చైర్మన్ పుట్ట రవి పిలుపునిచ్చారు. హనుమకొండ నక్కలగుట్టలోని గురువారం జరిగిన దళిత సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14న ఉదయం హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, అనంతరం అంబేడ్కర్ భవన్‌లో జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

జయంతిని ఘనంగా జరుపుకోవాలి

ఖిలా వరంగల్: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని బీజేపీ నేత, అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, బీజేపీ నాయకుడు కుసుమ సతీష్ పిలుపునిచ్చారు. ఈమేరకు వరంగల్ ఇసుక అడ్డా జంక్షన్ సమీపంలో వరంగల్ ఎస్సై మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బన్న ప్రభాకర్, మాదాసి రాజు ఆధ్వర్యంలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఉచిత వైద్య శిబిరం

రామన్నపేట: వరంగల్ కొత్తవాడ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్టు భవన్‌లో అభయ ఆస్పత్రి వైద్యులు గౌతం, వైష్ణవి మస్నా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు చిప్ప వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ లింగమూర్తి, మానస, రాధిక, ఓంకార్ పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్టివేత

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్, విద్యానగర్ కాలనీ, విష్ణుపురి ప్రాంతాల్లో గురువారం వీధి కుక్కలను మున్సిపల్ సిబ్బంది పట్టుకుని దూరప్రాంతాలకు తరలించారు. కార్పొరేటర్ విజయశ్రీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవిందర్ పర్యవేక్షణలో కుక్కలను సిబ్బంది బంధించి తీసుకెళ్లారు.

పశ్చిమలో పోటీకి సిద్ధం

కాజీపేట: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన అధినేత ఆదేశం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో నిలవడం ఖాయమని పార్టీ కోఆర్డినేటర్ బైరి వంశీకృష్ణ అన్నారు. కాజీపేట పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఏబీవీపీ నాయకుల అరెస్ట్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో గురువారం ఆందోళన చేసిన ఏబీవీపీ నాయకులను కేయూ పోలీసులు అరెస్టుచేశారు. అరెస్టయిన వారిలో ఎం.రాంబాబు, ఎన్.రాజేష్, ఎ.కిరణ్, సీహెచ్.సతీష్, ఎ.భార్గవకుమార్, బి.గోపాలకృష్ణ, జి.ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ఖిలా వరంగల్: వరంగల్ 37వ డివిజన్ తూర్పుకోటలోని హనుమాన్ జంక్షన్‌లో మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ సువర్ణ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బిల్లా కవిత, నాయకులు శ్రీకాంత్, బోగి సురేష్, బిల్లా రవి, వాసుదేవ్, వేణు, ఉమేష్, క్రాంతి, కిరణ్, శివ, వెంకన్న పాల్గొన్నారు.

రేపు కందాల శోభారాణి యాదిసభ

ఖిలా వరంగల్: ఈనెల 15న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న డాక్టర్ కందాల శోభారాణి యాది సభను విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నేత బాలరాజు పిలుపునిచ్చారు. ఈమేరకు వరంగల్ పడమర కోట జంక్షన్‌లోని అమరవీరుల స్థూపం వద్ద పలు ప్రజా సంఘాల నాయకులతో కలిసి గురువారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

కాజీపేట: కాజీపేట హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తులకు గురువారం అన్నదానం చేశారు. అయ్యప్ప స్వామికి ఆలయ ప్రధాన అర్చకుడు ఉడుతల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం, అర్చనలు జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

పేలిన సెల్‌ఫోన్

వరంగల్: వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లోని 13వ నంబర్ మిర్చియార్డు సమీపంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పెద్దగూడెంకు చెందిన రైతు ఆంగోతు జగన్ గురువారం సెల్‌ఫోన్ చూస్తున్నాడు. ఆకస్మాత్తుగా ఫోన్ బ్యాటరీ వేడెక్కడంతో పక్కకు పడేశాడు. ఈక్రమంలో అది పేలింది.

విద్యార్థి నుంచే ఉన్నతంగా ఎదగాలి



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

విద్యారణ్యపురి: అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థి దశనుంచే ఉన్నతంగా ఎదగాలని హనుమకొండ నక్కలగుట్టలోని వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాక వెంకటేశ్వర్లు సూచించారు. ఈమేరకు పాఠశాలలో అంబేడ్కర్ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, షబానా, నవీన్, నాగేశ్వర్, ప్రశాంత్, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

బుద్ధభవన్ పునర్నిర్మాణంలో భాగస్వామినవుతా



శ్రామిక కుటుంబాలతో చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్

హన్మకొండ చౌరస్తా: త్వరలో అధునాతన హంగులతో నిర్మించనున్న ఉద్యమాల పురిటిగడ్డ బుద్ధభవన్ పునర్నిర్మాణంలో భాగస్వామినవుతానని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ 5వ డివిజన్ కుమార్‌పల్లిలోని బుద్ధభవన్‌లో గురువారం ఆనాటి భవన నిర్మాణ శ్రామిక కుటుంబ సభ్యుల అపూర్వ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలను సన్మానించారు. బుద్ధభవన్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్, కార్పొరేటర్లు చెన్నం మధు, వేముల శ్రీనివాస్, బొంగు అశోక్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, బుద్ధభవన్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బీఆర్.అంబేడ్కర్, విశ్లేషకులు డాక్టర్ రాజ్‌సిద్ధార్థ్, లెనిన్, కార్యదర్శి వంగల సుదర్శన్, కోశాధికారి పీసరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

అవినీతిని అంతం చేయడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

హన్మకొండ: ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అంతం చేయడమే లక్ష్యంగా జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి పనిచేస్తోందని సంఘం హైదరాబాద్ జోన్ కన్వీనర్ కంశం శెట్టి శ్రీనివాస్ తెలిపారు. హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలో సంఘం ముఖ్య నాయకులు సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది మేధావులు, పౌర సంఘాలు నాయకులు, స్వచ్ఛంద సంస్థల కృషి ఫలితంగానే సమాచార హక్కు చట్టం వచ్చిందని వివరించారు. సమావేశంలో జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి సభ్యులు పెండ్యాల సతీష్‌రెడ్డి, వక్కల సతీష్, ప్రతాపగిరి వెంకటరమణ, మందల రాజేందర్ రెడ్డి, సుంకర ప్రకాశ్‌రెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి



సన్నాహక సమావేశానికి హాజరైన నాయకులు

నయీంనగర్: పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీజీఓ, టీఎన్‌జీఓ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు నక్కలగుట్ట ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 16న ఉదయం వరంగల్ ఎంజీఎం కూడలి నుంచి ఏకశిల పార్కు వరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల బైక్ ర్యాలీ ఉంటుందని చెప్పారు. అనంతరం కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ర్యాలీలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొండ శ్రీనివాస్, అఫ్జల్, శేషగిరి, రాజమౌళి, శ్రీనివాస్, భిక్షపతి, రఘుపతి, రవి, రాజు, రాజేష్, ఓంసింగ్, ముత్యాలరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.